“కలిసి భోజనం చేయండి, ఆహారంపై అల్లాహ్ నామాన్ని స్మరించండి, అందులో మీకు శుభం కలుగుతుంది.”

వహ్’షియ్యిబ్ని హర్బ్ రదియల్లాహు అన్హు ఉల్లేఖన: వారు ఇలా అన్నారు: “ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం! మేము తింటున్నాము కానీ కడుపు నిండినట్లు ఉండడం లేదు.”
ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు: “బహుశా మీరు విడివిడిగా తింటున్నారు కావచ్చు?” దానికి వారు: “అవును” అన్నారు. అపుడు ఆయన ఇలా అన్నారు:“కలిసి భోజనం
చేయండి, ఆహారంపై అల్లాహ్ నామాన్ని స్మరించండి, అందులో మీకు శుభం కలుగుతుంది.”
[హసన్ హదీథు] [అబూదావూద్, ఇబ్న్ మాజహ్ మరియు అహ్మద్ నమోదు చేసినారు:]

కొంతమంది సహాబాలు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో: “ఓ ప్రవక్తా! సల్లల్లాహు అలైహి వసల్లం. మేము తింటున్నాము కానీ ఎప్పుడూ కడుపు నిండినట్లు అనిపించటం లేదు” అన్నారు. ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) వారితో ఇలా అన్నారు: “బహుశా మీరు విడివిడిగా తింటున్నారేమో, ఎవరికి వారు ఒంటరిగా తింటున్నారేమో.” దానికి వారు: “అవును” అన్నారు. అపుడు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం “విడివిడిగా, ఒంటరిగా కాకుండా, మీరంతా సమిష్ఠిగా ఒకచోట చేరి భోజనం చేయండి. ఆహారంపై “బిస్మిల్లాహ్” (అల్లాహ్ నామమున ప్రారంభిస్తున్నాము) అని అల్లాహ్ పేరును స్మరించండి. ఆ ఆహారం మీ కొరకు దీవించబడి, శుభప్రదం అవుతుంది, మరియు దానితో మీరు సంతుష్ఠులౌతారు” అన్నారు.

http://www.sunnah.global/hadeeth/te/show/4212